# ద్రావిడ విశ్వవిద్యాలయంలో “సైబర్ క్లబ్” ప్రారంభం

తేది:07.12.2022

ద్రావిడ విశ్వవిద్యాలయంలో రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ ఆదేశానుసారం “సైబర్ క్లబ్”ను ప్రారంభించారు. బుధవారం వర్శిటీ ఎమ్.ఎస్.సుబ్బలక్ష్మి ఆడిటోరియం ముందు యాంఫిథియేటర్ వద్ద వర్శిటీ సైబర్ క్లబ్ కోఆర్డినేటర్ డా.డి.శ్రీప్రియ, కో-కోఆర్డినేటర్ డా.వి.కలైయరసిల ఆధ్వర్యంలో “సైబర్ క్లబ్”ను వర్శిటీ వైస్-ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ, రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డిలు ప్రారంభించారు.

ఈ సందర్భంగా వైస్-ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ మాట్లాడుతూ... మన పరిసరాలను ఎలా శుభ్రంగా వుంచుకుంటామో అదేవిధంగా సైబర్ నెట్‌వర్క్‌ని కూడా శుభ్రంగా వుంచుకోవాలన్నారు. లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. భారతదేశంలో 15 సంవత్సరాలుగా చాలా మంది అమ్మాయిలు కనపడకుండా పోతున్నారని.. దీనికి సంబంధించి సైబర్ పోలీసులు భారతదేశంలో 24వేల మంది అమ్మాయిల తరలిపుంను అడ్డుకున్నారని తెలిపారు. ఒకప్పటి టెక్నాలజీకి ఇప్పటి టెక్నాలజీలలో చాలా మార్పులు చోటుచేసుకున్నాయి.. టెక్నాలజీలను మంచి కంటే చెడుకే ఎక్కువగా ఉపయోగిస్తున్నారని అన్నారు. విద్యార్థులందరూ టెక్నాలజీలను మంచి కోసం మాత్రమే ఉపయోగించుకోవాలని సూచించారు. వర్శిటీలో ఏర్పాటు చేసిన “సైబర్ క్లబ్” ద్వారా విద్యార్థులకు సైబర్ క్రైమ్‌పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం సైబర్ నేరాలను తగ్గించేందుకు అనేక చర్యలు తీసుకుంటోందని.. దిశ యాప్ వంటివి మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతోందని అన్నారు. విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగివుండాలని సూచించారు. అక్రమంగా డబ్బు సంపాదించేందుకు ఇలా సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని.. టెక్నాలజీని మంచికి మాత్రమే ఉపయోగించాలని కోరారు. ఇళ్ళల్లో సైతం అమ్మాయిలకు జాగ్రత్తలు చెప్పి పంపిస్తున్నారని.. అదేవిధంగా అబ్బాయిలకు సైతం సైబర్ నేరాలపై చెప్పి బయటకు పంపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలా చేస్తే దేశం మొత్తం మీద సైబర్ నేరాలు చాలా వరకు తగ్గే అవకాశం ఉందన్నారు.

వర్శిటీ “సైబర్ క్లబ్”లో 204 మంది విద్యార్థినీ విద్యార్థులు నమోదు చేసుకున్నారని కోఆర్డినేటర్ డా.శ్రీప్రియ తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**- డా.ఎమ్.ఎస్.దుర్గాప్రవీణ్, పిఆర్ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**


DRAVIDIAN UNIVERSITY
Srinivasavanam, Kuppam-517426, A.P.
Cyber Club
Prof.Tummala Ramakrishna
Prof.T.Anuradha
Dr.A.K.Venugopal Reddy






DRAVIDIAN UNIVERSITY
Cyber Club